RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...
VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :12 - సంచిక :30 - పేజీలు :6 - వెల :రూ :3 - బుధవారం 26, జూన్ 2024

## హై లైట్స్

### పార్టీ ఫిరాయింపులు అడ్డుకునేందుకు బీఆర్ఎస్ రెండంచెల వ్యూహం..!



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : ఎమ్మెల్యేలు వరుసగా పార్టీని వీడుతుండటంతో గులాబీ దళం అప్రమత్తమైంది. ఇప్పటికే కండువా మార్చిన నేతలపై చర్యలకు సిద్ధమవుతుండటంతో పాటు ఆయా ఎమ్మెల్యేలకు నిరసన తగిలేలా ఆందోళనలకు సిద్ధం అవుతుంది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో మొదలైన ఫిరాయింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. రెండు రోజుల క్రితం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పార్టీని వీడటంతో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య ఐదుకు చేరింది. ఈ ఇద్దరితో పాటు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా మార్చి అధికార పార్టీ కండువా కప్పుకున్నారు.ఒక్కరితో మొదలైన ఫిరాయింపులు ఐదుకు చేరాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమైంది బీఆర్ఎస్. పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ నుంచి వేరే పార్టీలకు వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది ఆ పార్టీ. మీ పార్టీ వీడితే చర్యలకు పట్టుబడుతున్నారు.. ఒక రాష్ట్రానికి ఒక రూల్ ఉంటుంది? మరో రాష్ట్రానికి మరో రూల్ ఉంటుందా? అని కాంగ్రెస్‌ను నిలదీసేందుకు సిద్ధమైంది బీఆర్ఎస్.మరోవైపు ఎమ్మెల్యేలు పార్టీ మారిన నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌ఛార్జ్‌ను నియమించడంతో పాటు క్యాడర్ చేజారకుండా కసరత్తు చేస్తోంది. పార్టీలో కమిటీలు వేయాలని నిర్ణయించింది. మరోవైపు న్యాయపోరాటానికి సైతం సిద్ధమవుతోంది. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాల్లో కిందిస్థాయి క్యాడర్‌తో నేరుగా ఫోన్‌లో మాట్లాడుతున్నారు అధినేత కేసీఆర్.

### కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌లో ఆ మంత్రి ప్రత్యేక ఆకర్షణ.




హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న రాజకీయ ప్రకంపణల్లో ఆయనే కీలకం. ఎక్కడ ఎవరు కండువా కప్పుకున్నా ఆ మంత్రి లేకుండా మంత్రాంగం ముందుకు జరగడం లేదన్న చర్చ జోరుగా నడుస్తోంది. ప్రతి ఆకర్ష్?లో ఆయన అపరేషన్ ఉండాల్సిందే అంటున్నారు కొందరు. జిల్లాతో సంబంధం లేకుండా ఎవరి జాయినింగ్ అయినా ఆయనే దగ్గరుండి అపరేషన్ కంప్లీట్ చేస్తున్నారట. ఇంతకీ ఏవరా లీడర్.. ఏంటా కథ.? ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆ మంత్రి కీలకంగా మారారు. ఎక్కడ ఏ జాయినింగ్ జరిగిన ఆ మంత్రి కనుసన్నల్లోనే అది పూర్తి అవుతుంది. జాయిన్ చేసుకునేది సీఎం అయినా దాని వెనుక ఉండేది మాత్రం ఖమ్మం జిల్లా మంత్రి పోంగులేటి అనే వార్త జోరుగా ప్రచారం జరుగుతోంది. అవును ఈ ప్రచారానికి రోజు రోజుకు బలం చేకూరుతూనే ఉంది. ఎందుకంటే ఆ మంత్రి ఇంఫ్లూయిన్స్ ఆ రేంజ్?లో ఉంది. ఆయన లేకుండా ఒక్క జాయినింగ్ కూడా జరగడం లేదంటే మంత్రి ఏంత పవర్ ఫుల్ అనేది అర్థం చేసుకోవచ్చు.

**అందరు బాగుండాలి**
**అందులో మనం ఉండాలి**



## కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు..!



### ఇంజినీరింగ్ విద్యార్థులకు అలెర్ట్..

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బీటెక్, బీఈ సీట్ల భర్తీకి కోసం నిర్వహించనున్న కౌన్సెలింగ్‌లో మార్పులు చోటు చేసుకున్నది. షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 27 నుంచి మొదలు కావాల్సిన కౌన్సెలింగ్ వాయిదాపడింది. మళ్లీ జూలై 4 నుంచి ఇంజినీరింగ్ తొలివిడత ప్రక్రియ మొదలవనున్నది. జూలై 6 నుంచి 13 వరకు తొలి విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్, 8వ తేదీ నుంచి 15 వరకు తొలి విడత వెబ్ ఆప్షన్స్, 19న ఇంజినీరింగ్ తొలి విడత సీట్లను కేటాయించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఇక జూలై 26 నుంచి ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని.. 27న రెండో విడత కౌన్సెలింగ్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. జూలై 27, 28 తేదీల్లో రెండో విడత వెబ్ ఆప్షన్స్‌కు అవకాశం ఇస్తామని.. 31న రెండో విడత సీట్ల కేటాయింపు, ఆగస్ట్ 8 నుంచి మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్ట్ 9న మూడో విడత కౌన్సెలింగ్‌కు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి.. 9, 10 తేదీల్లో వెబ్ ఆప్షన్స్‌కు అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే నెల 13న ఇంజినీరింగ్ మూడో విడత సీట్ల కేటాయించనున్నారు. ఇక ఆగస్టు 21 నుంచి కన్వీనర్ కోటా ఇంటర్నల్ స్లైడింగ్ ఉండనున్నది.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన ప్రధాని మోడీ



డిల్లి -వాస్తవ తెలంగాణ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో సమావేశమయ్యారు. మంగళవారం ఢిల్లీలోని త్యాగరాజ్ మార్గ్‌లోని వెంకయ్య నాయుడు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ ప్రయోజనాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. వీరిద్దరి భేటీపై మోడీ ట్వీట్ చేశారు. తాను వెంకయ్య నాయుడును కలిశానని, ఆయనతో దశాబ్దాలుగా పని చేసే అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. భారతదేశ పురోగతి పట్ల ఆయన వివేకం, అభిరుచిని ఎప్పుడూ ప్రశంసించానని అన్నారు.అలాగే మోడీ తన నివాసానికి వచ్చి కలిశారని, భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీకి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాని వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సందర్భంగా మా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నాము. నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే సంవత్సరాలలో భారత్ మరింత ప్రకాశిస్తుందని, సరి కొత్త శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మంత్రి పదవి?



## 'కుప్పంలో రౌడీయిజం చేస్తే అదే వారికి చివరి రోజు'..

### సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు..



తనపై కుప్పం ప్రజలు ఎప్పుడూ నమ్మకం ఉంచారన్నారు సీఎం చంద్రబాబు. కేబినెట్లో 8మందికి కొత్తవారికి అవకాశం కల్పించామని కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తన సొంత నియోజకవర్గం కప్పంలో ఇది తొలిపర్యటన. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టారు. గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం కుప్పం బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా కుప్పంలో రౌడీయిజం చేస్తే.. అదే వారికి చివరిరోజు అవుతుందని హెచ్చరించారు.కుప్పంను అభివృద్ధికి నమూనాగా తయారు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గానికి ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగా ఒక్కో గ్రామానికి రూ. 10కోట్లు అభివృద్ధి నిధి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికలు ఎంతో చారిత్రాత్మకం అని వివరించారు. రాబోయే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం

## రాహుల్ టు అఖిలేష్.. రాజ్యాంగ ప్రతితో ప్రమాణం చేసిన విపక్ష కూటమి ఎంపీలు




డిల్లీ - వాస్తవ తెలంగాణ : 18వ లోక్‌సభ తొలి సమావేశాలు కొత్త పార్లమెంట్ భవనంలో విపక్షాల ఆందోళనల నడుమ కొనసాగుతున్నాయి. ఈ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజు 280 మంది ఎంపీలు లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీలతో ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రమాణం చేయించారు. రెండోరోజైన మంగళవారం కూడా మిగిలిన ఎంపీలు ప్రమాణం చేస్తున్నారు. అయితే, ఈ సమావేశాల్లో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రొటెం స్పీకర్ నియమించిన తీరుకు వ్యతిరేకంగా సమావేశాలు ప్రారంభం నుంచి విపక్ష కూటమి పార్టీల ఎంపీలంతా రాజ్యాంగ ప్రతుల తో సభలో నిరసన తెలుపుతున్నారు. అదేవిధంగా రాజ్యాంగ ప్రతులతోనే ప్రమాణ స్వీకారం కూడా చేస్తున్నారు. పోడియం వద్దకు వెళ్లి ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా కూటమి పార్టీల ఎంపీలంతా ఇదే విధానాన్ని ఫాలో అవుతున్నారు.

చరిత్రలో తొలిసారి స్పీకర్ పదవికి ఎన్నికఇదిలా ఉండగా.. దేశ చరిత్రలోనే తొలిసారి లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నికలు జరగనున్నాయి. ఎప్పటిలాగే స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం చేసేందుకు ఎన్డీయే ప్రయత్నించింది. మంగళవారం ఉదయం స్పీకర్ ఎన్నికకు సహరించాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండియా కూటమి నేతలను కోరారు. అయితే, స్పీకర్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ ఓ మెలిక పెట్టింది. డిప్యూటీ స్పీకర్ విపక్షాలకు ఇస్తే స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరిస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు ఎన్డీయే కూటమి దాదాపు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఇండియా కూటమి సభ్యులతో రాజ్‌నాథ్ సింగ్ జరిపిన చర్చల్లో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ప్రతిపక్ష ఇండియా కూటమి కూడా స్పీకర్ పదవికి పోటీకి దిగింది. కాంగ్రెస్ ఎంపీ సురేశ్‌ను బరిలోకి దింపింది. ఎన్డీయే తరపున లోక్‌సభ స్పీకర్ పదవికి ఓం బిర్లా , విపక్ష ఇండియా కూటమి తరపున కాంగ్రెస్ ఎంపీ కె.సురేశ్ నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇప్పటి వరకూ ఏకగ్రీవమైన స్పీకర్ పదవి.. ఇప్పుడు తొలిసారి ఆ పదవికి ఎన్నికలు జరగనున్నాయి.

## అధిష్ఠానం హామీతో రాజీనామాపై వెనక్కి

హైదరాబాద్ -వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రాజీనామాపై వెనక్కి తగ్గినట్లు సమాచారం. సోమవారం జీవన్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమంత్రి శ్రీధర్ బాబు జీవన్‌రెడ్డి నివాసంలో ఏకాంత చర్చలు జరిపారు. రేపు సీఎం హైదరాబాద్‌కు వచ్చి మాట్లాడిన తర్వాత మీరు ఏం నిర్ణయం తీసుకున్నా అది మీ ఇష్టం. అప్పటి దాకా మా మాట వినాలని శ్రీధర్ బాబు, భట్టి కోరారు.అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్‌లో మాట్లాడించారు. కేసీతో ఫోన్లో మాట్లాడిన తర్వాత జీవన్ రెడ్డి తన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారు. అయితే జీవన్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ మంత్రి పదవి? ఆఫర్ చేసిట్లు తెలిసింది. అందుకే ఆయన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు.ఆయన చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో అసనం వ్యక్తంచేశబుూరు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించిన విషయం తెలిసిందే.



# బోనాలకు నిధుల కోసం దరఖాస్తు చేసుకోండి - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జూన్ 25(వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బోనాలకు సంబంధించిన నిధుల కేటాయింపు కోసం నిర్వహణ కమిటీలు హబ్సి గూడ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో దరఖాస్తు పత్రాలు ఈవో కు అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆశాడ బోనాల ఉత్సవాల కు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్ ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కొరకు అన్ని ఏర్పాట్లు చేస్తాం : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**చిలుకానగర్, జూన్ 25 (వాస్తవ తెలంగాణ ):** చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో , బీరప్ప గడ్డ రాఘవేంద్ర నగర్, సాయిరాం నగర్, చిల్కానగర్ గుట్టపై తదితర ప్రాంతాల్లో ప్రజల అభ్యర్థన మేరకు ఖాళీగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ పై డివిజన్ లో చీకటిగా ఉన్న ప్రాంతాల్లో నూతన ఎలక్ట్రికల్ లైట్స్ ని ఏర్పాటు చేసి ఆ పనులను మంగళవారం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బన్నాల గీత మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టినట్లు కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ , బాలు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ శివరామకృష్ణ, లైన్ మెన్ బాలరాజ్ , బస్తీ వాసులు వంశీ , సుబ్బారావు, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో,స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి









**హబ్సిగూడ, జూన్ 25( తెలుగుతేజం ):** హబ్సిగూడ డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలేరు యమునాబాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అయన కుమారుడు టిఆర్ఎస్ నాయకులు, కాలేరు జమున బాయి ట్రస్ట్ ఫౌండర్ కాలేరు నవీన్ ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాఠశాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని 6వ తరవగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మేటీరియల్ వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యమున బాయి ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు .అలాగే పాఠశాలకు సంబందించిన సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ సమస్యపై సానుకూలంగా స్పందించి ఏటువంటి సమస్యనైనా తప్పకుండ నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప ఉపాధ్యాయులు , బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,గంథం నాగేశ్వరావు , కాలేరు సుధాకర్ ,అజిత్ రెడ్డి ,సూరం శంకర్,చాంద్ పాషా , బొసాని పవన్ కుమార్,అద్విత్ ,శ్యామ్ ,నాని ,చందు ,లక్ష్మణ్ రావు మహిళ నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

# వాహనాల తనిఖీలు చేసిన పోలీసులు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ ఆదేశాలతో పట్టణ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో ని ప్రధాన కూడలి పెద్ద స్పెషల్ డ్రై తనిఖీలు నిర్వహించారు తనిఖీలలో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినా అలాగే వాహనాల సరైన పత్రాలు లేక రోడ్డుపైకి వచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు పట్టణంలో రాత్రి 11 తర్వాత ఎవరు కూడా గుంపులు గుంపులుగా తిరగరాదని హెచ్చరించారు.

# తారా కళాశాలలో ద్వితీయ తృతీయ సంవత్సర విద్యార్థులకు తరగతులు ప్రారంభం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా. సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ద్వితీయ సంవత్సరము మరియు తృతీయ సంవత్సరము విద్యార్థులకి రేపటినుండి అనగా 26 నుండి తరగతులు ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.తమ కళాశాలలో ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు బి.ఏ., బి.బి.ఏ.మరియు బీ.కాం. విద్యార్థులకు తరగతులు జరుగుతాయని అదే విధంగా మధ్యాహ్నం 12.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సైన్స్ విద్యార్థులకు ద్వితీయ, తృతీయ సంవత్సర తరగతులు జరుగుతాయని, విద్యార్థులు తప్పనిసరిగా కళాశాల యూనిఫామ్ మరియు ఐడెంటిటీ కార్డుతో తరగతులకు హాజరు కావలసి ఉంటుందని, యూనిఫామ్ తప్పనిసరి అని తెలిపినారు. విద్యార్థులు తప్పనిసరిగా 70 శాతం హాజరును కలిగి ఉండాలని, లేనిచో అట్టి విద్యార్థులకు వార్షిక పరీక్షలలో అనుమతి ఇవ్వబడదని పేర్కొన్నారు. విద్యార్థులు దీనిని గమనించి రేపటినుండి రెగ్యులర్గా తరగతులకు హాజరు కావాలని పేర్కొన్నారు.

# గద్ద నర్సింగ్ రావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**నాచారం, జూన్ 25( ):** నాచారం ఎర్రగుంట నివాసి గద్ద నర్సింగ్ రావు అకాల మరణం పట్ల ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కీర్తిశేషులు గద్ద నర్సింగ్ రావు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ "మగువ "ఎక్సటెన్షన్ నూతన క్లబ్ "శ్రీకారం" క్లబ్ ను ప్రారభించిన సోమారపు లావణ్య.



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)మంగళవారం రోజు స్థానిక శారద నగర్ లైన్స్ క్లబ్ భవన్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం శ్రీకారం " ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని జోన్ చైర్పర్సన్ మరియు ఎక్సటెన్షన్ చైర్పర్సన్ సోమవారం లావణ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . లయన్ లక్ష్మీవాణి అదేక్షతన ,డిస్టిక్ గవర్నర్ హనుమాన్ రాజిరెడ్డి, కోదండరాం, బద్వేశం, గైడ్డ్ లైన్ లయన్ ఎం.గంగాధర్ ,మరియు ఇతర సీనియర్ లయన్స్ యొక్క సమక్షం లోనూతన క్లబ్ ప్రెసిడెంట్ గా కే.మంజుల, సెక్రటరీగా ఈ మంజులారెడ్డి, ట్రెజరర్ గా కే వరలక్ష్మి, నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయడం మరియు23 మంది తో నూతన క్లబ్ ను ప్రారంభించడం జరిగింది, లయన్స్ క్లబ్ సేవలు , మహిళా ల నాయకత్వ అని ప్రోత్సహిస్తూ, సేవలని అందించడం లో లయన్స్ క్లబ్ ముందు అంజలో వుందని తెల్పటం జరిగింది.శ్రీకారం క్లబ్ నాణ్యమైనసేవలు గోదావరిఖని ప్రాంతానికి అందిస్తామని కూడా తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన లయన్ ప్రముఖులకు, పీఎస్టీ లకు మహిళా అతిథులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేయడం జరిగింది.

# ప్రజల కష్టాల్లో తోడుంటానని మాట ఇచ్చాను

## ప్రజల సమస్యల కోసం నిరంతరం శ్రమిస్తా పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూన్ 25( వాస్తవ తెలంగాణ ):** ఎన్నికల సమయంలో ప్రజలతో తోడుంటానని ప్రజలకు ఇచ్చిన మాట కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటు పడతానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ, నాచారం, రామంతపూర్, మల్లాపూర్, కుషాయిగూడ, చిలుక నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు ఆయన నివాసానికి వచ్చారు. ప్రజలు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డికి తెలిపి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఉందా లేకపోయినా రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తాను నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన వివరించారు.

# బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి నీ సన్మానించిన మాజీ సీఎం కేసీఆర్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రామగుండం కేశోరాం సిమెంట్స్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఎన్నికల్లో ఇటీవల బీఆర్ఎస్ ప్యానల్ విజయం సాధించిన నేపథ్యంలో అధ్యక్షులుగా ఎన్నికైన కౌశిక హరి కుటుంబ సమేతంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని ఎర్రవెల్లి లోని ఫాంహౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా కౌశిక హరి ని కేసీఆర్ వారి చేతుల మీదుగా శాలువతో సన్మనించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామగుండం నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలను కౌశిక హరి ని కేసిఆర్ అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కార్పోరేటర్ కౌశిక లత వారి కొడుకు కౌశిక్ భరత్ పాల్గొన్నారు.

ప్రమాదానికి గురై మంచాల పడ్డ గోదావరిఖని విఠల్ నగర్ కు చెందిన

# తోటి ఫొటోగ్రాఫర్ వేల్పుల ప్రదీప్ కు ఆర్థిక చేయూత



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)20 రోజుల క్రితం సబ్బితం దగ్గర రోడ్డు పక్కకు బండి ఆపుకొని నిలుచున్న గోదావరిఖని ఫోటో(గ్రాఫర్స్అసోసియేషన్ సభ్యుడైనటువంటి వేల్పుల ప్రదీప్ కు ఒక ఆగంతకుడు తాగి బండి నడుపుతూ వచ్చి వేల్పుల ప్రదీప్ కు యాక్సిడెంట్ చేయడం జరిగింది. ఇట్టి ప్రమాదంలో అతని ఎడమ కాలు ఎడమ చేయి ఫ్రాక్చర్ మరియు అతని ఎడమ కాలికి పెద్ద గాయం కాగా మంచానికి పరిమితం కావడం జరిగింది. ఇట్టి పరిస్థితిని చూసి గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు జిల్లా ఫోటో%ం% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కుటుంబ భరోసా కు విన్నవించుకోగా వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర కుటుంబ భరోసా ఎకౌంటు నుండి పదివేల రూపాయల ఆర్థిక సహాయం బాధిత వేల్పుల ప్రదీప్ కు ప్రకటించి పంపడం జరిగింది. పదివేల రూపాయలను ? 10,000/- ఈరోజు అసోసియేషన్ బాధ్యులు వేల్పుల ప్రదీప్ ఇంటికి వెళ్లి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి , ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, ఉపాధ్యక్షులు దుస్స మహేష్, తొగతి శ్రీధర్, సంయుక్త కార్యదర్శులు గుడెల్లి.శ్రీనివాస్, చిప్ప కుమారస్వామి. రాగుల రాము మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.ఇట్టి ఆర్థిక సహాయం చేసిన తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోశాధికారులకు బాధితుడు మరియు గోదావరిఖని ఫోటో%ం% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఒరిజినల్ ఫోన్ లాగా కనిపించే బ్రాండెడ్ కంపెనీ కాపీ సెల్ ఫోన్ లు కొని మోసపోకండి.

రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శనివారం రోజు న స్థానిక మార్కండేయ కాలనీలో శ్రీనివాస అనే వ్యక్తి తన ఇంటి ముందు నిలిచి ఉండగా,బీహార్ ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఇద్దరు తమ తమ ఊరికి వెళ్లాలి,మేము స్థానికంగా ఎన్ టీ పి సి లో వర్క్ చేస్తున్నాము, మేము ,గ్రామానికి వెళ్లడానికి డబ్బులు లేవు, మా దగ్గర ఉన్న ఒప్పో కొత్త ఫోన్ అమ్ముతాము తక్కువ ధరకే అని, ఒప్పో కాపీ చైనా ఫోన్ అతనికి అమ్మినారు, వారు వెళ్లిపోయిన తర్వాత శ్రీనివాస్ దానిలో సిమ్ము వేసి చూడగా నెట్వర్క్ రావడం లేదు, స్థానికంగా ఉన్న మొబైల్ షాప్ లో చూపించగా అది చైనా ఫోన్ అని తెలిసింది, గోదావరిఖని పరిసర ప్రాంతాల వ్యక్తులకు సూచన, ఇంటి దగ్గరకు వచ్చి మొబైల్ అమ్ముతామన్న వారి దగ్గర ఎటువంటి మొబైల్ కొని మోసపోకండి.రామగుండం మొబైల్ షాప్స్ అసోసియేషన్.

# జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలి

## - డీజే వై ఎం.



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ. ప్రభుత్వం వచ్చిన వెంటనే జాబులు ఇస్తామని చెప్పి ఇదివరకు ఒక నోటిఫికేషన్ కూడా వేయడం లేదని ఆయన మాట్లాడారు. గ్రూప్ వన్ ఫిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ టు త్రీ నోటిఫికేషన్లో అదనంగా పోస్టులను పెంచాలని 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ కేలండర్ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. బిజీవైఎం జిల్లా అధ్యక్షుడు బొర్రా ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చెప్పినట్లుగా ఉ ద్యోగాల భర్తీని వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మండిపోతున్న కూరగాయ ల ధరలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : అమాంతం పెరిగిన టమాటా ఉల్లి ధరలు, తగ్గిన దిగుబడులతో ధరలకు రెక్కలు వచ్చాయి. వర్షాభావంతో మార్కెట్లలో కూరగాయల ధరలు బొగ్గు మంటున్నాయి పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశం నిండుతున్నాయి వర్షాలు పడకపోవడంతో కొత్త పంటలకు ఇంకా సమయం ఉంది రూపాయిలు 100కు రెండు మూడు కూరగాయలు కూడా రావడం లేదు వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. ఒకపక్క ఎండ సెగ మరోపక్క కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసురు మనవలసి వస్తుంది ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావము చూపింది కూరగాయల పండించే రైతులకు నిరాశగా వందలాది ఎకరాలలో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ప్రజలు నిత్యం వినియోగించే టమాటా చుక్కలు చూపిస్తుంది ఇప్పటికే మళ్ళీ యాభై నుంచి వంద రూపాయలకు చివరకు 100 కిలో పెరిగింది నిత్యం వాడే ఉల్లిధర మళ్ళీ 35 పైనే పలుకుతున్నాయి ఎండాకాలంలో పంట విస్తీర్ణం పరిమితమైంది దిగబడి కాడ సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయలు దిగుబడి కూడా గణనీయంగా తగ్గింది అంటున్నారు వేసవి ప్రభావం తీవ్రంగా ఉ ండటంతో భూమిలోని తేమ గంటల వ్యవధిలో పంటలకు మీరు అందని పరిస్థితి ఉంది బుగర్భ జలాలు వేగంగా అడుగంటి పోతంతో బోర్లు ఉన్న పనిచేయడం లేదు ఎండ తీవ్రత ఎక్కువగా గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయకాండం లేదని టమోటా కేజీ 30 కిలో ధర గతంలో రూపాయలు 200 నుంచి 300 ఉండగా ఇప్పుడు 1200 పరుగుతోంది కాకర బెండ ధరలు పావుకు 30 కి తక్కువ లేవు మీన్స్ 100కు పావు అమ్ముతున్నారు అని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి టమోటా బీర గోరుచిక్కుడు సాగు చేసినా రైతులు అప్పులు చేసి పండించి పెట్టారు తీరా అమ్మే ముందు కాపు మొదలైనందుకు దశలో ఎండలో ఉన్న పంట కాస్త చేతికందకుండా పోతుంది ఎండ తీవ్రత కారణంగా పంట ఎండిపోయింది పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. ఇలాగే ఉంటే మార్కెట్ కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లో సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు. ఒక నెల ఆవుతే కూరగాయల ధరలు తగ్గుతాయని వ్యాపారవేత్తలు తెలుపుతున్నారు వేచి చూడవలసి ఉంటుంది.



# రైతుల సంక్షేమానికి కృషి చేయండి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా నూతనంగా ఆత్మ కమిటీ ఎన్నికైన సభ్యులు రైతుల సంక్షేమానికి కృషి చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి డివిజన్ నూతన ఆత్మ కమిటీ అధ్యక్షుడు ప్రభువును మంగళవారం సంగారెడ్డిలో సన్మానించారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులకు సూచనలు సలహాలు ఇచ్చి పండుగ సాగు పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. రైతులకు ఈ పంటను ఎప్పుడు వేయాలి ఇప్పుడు కోయాలి ఇలాంటి పరిస్థితుల్లో మందులు వాడాలి తెగుళ్లకు వచ్చినట్లయితే ఇలాంటి మందులను పిచికారి చేయాలి అని రైతులకు అవగాహన సదస్సులు పెట్టి సూచనలు ఇయ్యాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తో పాజి అనంతకృష్ణ, మునిపల్లి సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కృష్ణ అంగారక సంకష్టహర చతుర్థి పూజలు.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా నెల్కల్ మండలం రీజినల్ గ్రామంలో మంగళవారం సంకష్టహర చతుర్థి కలిసి రావడంతో కృష్ణ అంగారక సంకష్టహర చతుర్థి పూజలను రీజినల్ వరసిద్ధి వినాయక ఆలయంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. నేలకల్ మండలం రేజింతల్ గ్రామంలో కొంగుబంగారమైన భక్తులకు కొలువైయున్న తొలిముక్కుల దేవుడికి కృష్ణ అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా వేకో జామున అభిషేకాలు, విశేష పూజలను జరిపారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి ఆది పూజితడిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో వినాయకుడి పూజలు అందుకున్నారు. ముఖ్యఅతిథిగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి. జైరాబాద్ నియోజకవర్గం నేలకల్ మండలం పరిధిలోని రేజింతల్ సిద్ది ఆలయానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి మంగళవారం అంగారక సంకట చతుర్థి సందర్భంగా రిజింతల సిద్ధి వినాయకుడిని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ విఘ్నేశ్వరుని వేడుకున్న రూ.

# అధికారులు అవినీతి పాల్పడితే చర్యలు తప్పవు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





సదాశివపేట - వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట ప్రజలకు కనీస అవసరాలైన త్రాగునీరు వైద్య విద్య అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి చింతా ప్రభాకర్ పేర్కొన్నారు ప్రజలు అధికారి దగ్గరికి సమస్యలతో వచ్చినప్పుడు వెంటనే సమస్యలు పరిష్కరించినప్పుడే వారికి ప్రభుత్వం పై మంచి అభిప్రాయం ఏర్పడుతుంది అన్నారు మంగళవారం మండల కేంద్రంలో మండల.పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిటిసి లకు చివరి సమావేశం కావడంతో మండల అధ్యక్షుడు తో%శీ%ట యాదమ్మ కృష్ణయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనలో వర్షాకాలం తలెత్తి సమస్యలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు పేదలకు ప్రభుత్వం అందజేసే సమక్ష మ పథకాలను వారికి అందేలా చూడాలన్నారు ఏ ఒక్క నిరుపేదకు అన్యాయం జరగవద్దన్నారు అనంతరం చింతాప్రభాకర్ పలువురు సన్మానించారు పదవి విరమణ పొందుతున్న ఎంపీపీ ఎంపీటీసీలను పలువురిని ఎమ్మెల్యేలను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే .లక్ష్మి తహసిల్దార్ సరస్వతి డిప్యూటీ తహసిల్దార్ వీరేశం ఎంపీ ఓ మండల పంచాయతీ కార్యదర్శులు అధికారులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాఠశాలల బంద్ కుపిలుపునిచ్చిన ఏబీవీపీ శంకపల్లి నగర కార్యదర్శి చెవ్వ నితిన్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 26 వా తేదీన పాఠశాలల బంద్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పిలుపునిచ్చిందని, శంకర్పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో మీడియా మిత్రుల సమావేశంలో నగర కార్యదర్శి చెవ్వా నితిన్ మాట్లాడుతూ సర్కారు బడుల్లో సమస్యలు పరిష్కరించాలని ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు అదపు చేయాలనే డిమాండ్ చేసాడు, ఈనెల 26వ తేదీన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల బందు కు పిలుపునిచ్చిందని తెలిపారు. ప్రైవేటు కార్పొరేట్ స్కూళ్లలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని పాఠశాలల్లో బుక్స్ యూనిఫామ్ అమ్మకాలు నిలిపివేయాలని ప్రభుత్వ స్కూళ్లల్లో డీఈవో, ఎంఈఓ లను నియమించాలని మధ్యాహ్న భోజనం అవకతవుకలపై విచారణ జరపాలని మెగాడీఎస్సీ నోటిఫికేషన్ 24 వేళ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్ కి పిలుపునిచ్చారు. దీనికి అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు సహకరించి శాంతియుతంగా బంధు నిర్వహిస్తారని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో వంశీ, హృషికేష్, ఆదిత్య, ప్రవీణ్, వినయ్, భరత్, వినయ్, శ్రీధర్, తదితత ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు పరిచినప్పటికీ పట్టించుకోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : శంకర్పల్లి మండల పరిధి లోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులు వేలకు వేలు ఫీజులు చెల్లించడంతో పాటు పుస్తకాలపైనా భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు పుస్తకాల పేరుతో వేలకువేలు వసూలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారి దొపిడీకి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు పరిచినప్పటికీ పట్టించుకోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికి ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లన్నీ విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలను ప్రైవేట్ పబ్లిషర్ల తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద భారీగా వసూలు చేస్తున్నారు దీంతో స్కూల్ ఫీజుతో పాటు పుస్తకాల కోసం అదనంగా ఏడాదికి రూ. 5వేల నుంచి రూ. 10వేల వరకు చెల్లించాల్సి వస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ మాఫియా చేతుల్లో ప్రైవేట్ విద్య చితికిపోతున్న మధ్యతరగతి కుటుంబాలు ఫీజులతోపాటు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బుక్స్‌బ్యాగ్, క్యారేజీ బ్యాగ్, బూట్లు, యూనిఫామ్ అమ్మడం పైన నిమగ్నమయ్యాయి. ప్రైవేట్ స్కూల్ల విషయంలో ప్రభుత్వం ఎన్ని జీవోలు, నిబంధనలు రూపొందించినా ప్రయోజనం లేకుండా పోతుంది. యూనిఫామ్స్, బుక్స్, నోట్ పుస్తకాలకు ఇబ్బడిముబ్బడిగా బిల్లులు వేస్తున్నారు. ఇవన్నీ తమ వద్దనే కొనాలని హుకూం జారీ చేస్తున్నాయి. వాటిని తమ పాఠశాలల్లోనే కొనాలని చెప్పి ఫీజులకు, పుస్తకాలకు లింకు పెడుతున్నారు. మరికొన్నిచోట్ల నోటుపుస్తకాలు, యూనిఫాం తమ వద్దనే కొనాలని ఆదేశిస్తూ చివరకు ఫీజుకట్టడం తప్పనిసరి చేస్తున్నాయి.

## ఫ్యాషన్ సంస్థ ఆధ్వర్యం లో మహిళలకు ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా కుట్టుమిషన్ లా పంపిణీ..





కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు ఫ్యాషన్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతులమీదుగా మహిళలకు 70 కుట్టుమిషన్లు అందచేశారు. స్త్రీలు వంటింటికి పరిమితం కాకుండా మహిళలు స్వశక్తి తో ఎదగడం గర్వించ దగ్గ విషయం అని మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు,నాగారం మున్సిపల్ ఛైర్మన్ చంద్రరెడ్డి మరియు వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్ ,కౌన్సిలర్స్ కోఆప్షన్ మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 25 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు.... బిజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్.. జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డీ..





కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో జూన్ 25 రోజు ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు కార్యక్రమం నాగారం మున్సిపాలిటీ ఛైర్మెన్ చేంద్రరెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్, మరియు జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ ఛైర్మన్ చంద్ర రెడ్డి కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, పివిఆర్, ప్రెసిడెంట్ వేణు,కార్యదర్శి రవీందర్ రెడ్డి,లక్ష్మి, బిజేపీ నాయకులు పాల్గొన్నారు.

## 8 లక్ష విలువైన గుట్కా పట్టివేత

### బొల్లారం సి ఐ గంగాధర్





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ కు చెందిన గుట్కా వ్యాపారి దత్తు వద్ద ఎనిమిది లక్షల రూపాయల విలువైన గుట్కా ను బొల్లారం సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో దాడులు జరిపి పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ దశరథ్,ఏ ఎస్ ఐ నారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు సంజీవ్, చంద్రశేఖర్, మల్లేశం, కానిస్టేబుళ్లు సంజీవ్, జైపాల్,స్వరూప, అశోక్,హెచ్ జి నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలకు మగ్గం శిక్షణ ప్రారంభం

పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా జెకె పెన్నార్ పరిశ్రమ సహకారంతో ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు



పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మాకి నాంపే ఎక్ షెడ్ కార్యక్రమంలో భాగంగా పటాన్ చెరులో తన నివాసంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి సోమవారం మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ ప్రతి బిజెపి నాయకుడు కార్యకర్త తమ నివాసాల్లో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



## ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో విళ్లే టాపర్లు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు సోమవారం ప్రకటించిన ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభతో కళాశాల టాపర్లుగా నిలిచారు. కళాశాల ఎంపీసీ టాపర్గా సమీర్ 465, బైపీసీ టాపర్ గా రాజ్ నందిని 436, ఎంఈసి టాపర్గా ప్రసన్న 474, సీఈసీ టాపర్గా 477 మార్కులతో అధరహో అనిపించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ బాలకృష్ణ ఇతర అధ్యాపకులు అభినందించారు.





## రైతు వ్యవసాయ క్షేత్రంలోదొంగల బీభత్సం



### పలువురి రైతులబోరు మోటార్లస్టార్టర్ వైర్లను ఎత్తుకెళ్లిన వైనం

స్టేట్ క్రైమ్ ఇంచార్జ్ నవీన్ వాస్తవ తెలంగాణ (బుధవారం 25:- రాష్ట్రంలోఅనేక ఇబ్బందుల్లోఉన్న రైతులకు మరో సమస్యవెంటాడుతుందిరైతుల బోరు మోటార్ల వద్దఏర్పాటుచేసినస్టార్టర్ డబ్బాల నుండిస్టార్టర్లను ఫ్యూజ్ లను వైర్లనుగుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడుతూదాదాపు లక్షల రూపాయలనష్టాన్ని రైతులకు కలుగజేస్తూ యదేచ్ఛగా తిరుగుతున్నారుదొంగల బీభత్సం కారణంగాసిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో నీ చీకోడ్ రోడ్డుఏరియాలో గలమోటార్ బావుల వద్ద ఇదివరకేఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని రైతులు తమ గోడు విన్నవించుకుని అధికారులు చర్యలు తీసుకోవాలనిరైతులు కోరుతున్నారుదుబ్బాక గ్రామానికి చెందినగుండబోయిన భారతిఅనే మహిళ రైతువ్యవసాయ క్షేత్రం వద్దఉన్న బోరు మోటార్లవైరు మరియు స్టార్టర్లు పూర్తిగా ఎత్తుకెళ్లారనిఆమె తెలిపారుఇది ఇలాగే కొనసాగితే చిన్న, సన్నకారు రైతులు వ్యవ సాయం చేయడం ఇబ్బందిగా మారుతోందని వారు వాపోయారు

## ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన రఘునందన్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన : ఎల్కంటి సురేష్



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పార్లమెంట్ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు , మల్కాజ్గిరి ఎంపీగా గెలుపొందిన ఈటెల రాజేందర్ లను ఢిల్లీలోని వెస్టర్న్ కోర్టు లో కలిసి పూలబొకే అందజేసి శాలువతో సన్మానించిన భారతీయ జనతా పార్టీ గజ్వేల్ అసెంబ్లీ కో - కన్వీనర్ ఎల్కంటి సురేష్ మంగళవారం రోజున పార్లమెంటు భవనంలో మెదక్ ఎంపీగా ప్రమాణ స్వీకారం సందర్భంగా ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు



## ఎంపీ రఘురాం రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

వాస్తవ తెలంగాణ - కూసుమంచి : ఎంపీ రఘురాం రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులుఖమ్మం పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి గారు నేడు పార్లమెంట్లో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరియు మండల నాయకులు

### తిరుమల బ్రహ్మోత్సవాల్లో గూడూరు కళాకారుల ప్రదర్శనలు

# అప్పలయ్యగుంట,తిరుచానూరు లలో ప్రత్యేక ప్రదర్శనలు.



గూడూరు, సుదినం: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో గూడూరు సంస్కృతి సమ్మేళనం,శ్రీ శివకలిత భరత నాట్య కళాక్షేత్రం విద్యార్థులు,తల్లిదండ్రులు పలు కళా ప్రదర్శనలు ఇచ్చే భాగ్యం కలిగినట్లు శ్రీ శివలలిత భరత నాట్య వ్యవస్థాపకులు,సంస్కృతి సమ్మేళనం భరత నాట్య విభాగం ప్రిన్సిపాల్ పిండి మల్లిక వెంకయ్య మంగళవారం నాడు తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దేవస్థానం,అప్పలాయకొండ శ్రీ అభయ హస్త వెంకటేశ్వర స్వామి దేవస్థానం తిరుమాడ వీధుల్లో దేవత మూర్తుల రూపంలో చిన్నారులు కనువిందు చేసినట్లు తెలిపారు.తిరుమల మాడ వీదులలో నృత్య ప్రదర్శన, కోలాటం,వేషధారణ ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు.ఏడు కొండల పై పున్నమి పౌర్ణమలో గరుడ సేవ సందర్భంగా తల్లిదండ్రులు,చిన్నారులు ప్రత్యేక వేషధారణలో అశేషమైన అభినందనలు అందుకున్నారాన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానముల అధికారులు పిండి మల్లిక వెంకయ్య శిష్య బృంధానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తిరుమలలో ప్రదర్శనలు ఇచ్చినందుకు గాను,చిన్నారులు తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు పిండి మల్లిక వెంకయ్య తెలిపారు.పిండి మల్లికవ్యవస్థాపకులు శ్రీ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం ప్రిన్సిపాల్ (సంస్కృతి సమ్మేళనం నాట్య విభాగం) 7730943519

# మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి



కూసుమంచి సుదినం: జులై ఏడో తేదీ నా వరంగల్లు జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ఆత్మగౌర కవాతురాలేని జయప్రదం చేయండి - వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ జులై ఏడో తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతు ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ సభ్యులు పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చినారు పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలంలో గల మద్దులపల్లి గ్రామంలో నేడు నూతన గ్రామ కమిటీ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఈ నూతన గ్రామ కమిటీ నిర్మాణ సదస్సుకు నరేంద్ర మాదిగ అధ్యక్షత వహించిన సమావేశంలో ఆనందరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు ఈ దేశ చరిత్రలోని సుదీర్ఘకాలంగా ఒక కుల సంఘం మూడు దశాబ్దాల కాలం పాటు ఎటువంటి అవాంతరాలు ఎదురైన సవాలను స్వీకరిస్తూ ముందుకు కొనసాగిందే తప్ప ఏనాడు వెనకంజ వేయలేదని ఈ సందర్భంగా తెలియజేసినారు వర్గీకరణ లక్ష్యసాధనలో చివరి దశకు చేరుకున్న ఈ తరుణంలో ఉద్యమానికి 30 సంవత్సరాల నిండుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతు ర్యాలీని మాదిగ మాదిగ ఒప్పుకోలాల యువకులు లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో వర్గీకరణ చట్టబద్ధత సాధనను సాధించటం ఖాయమని ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అమలు కోసం ఒకపక్క పార్లమెంటరీ కమిటీని వేసి మరొక పక్క సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 6 7 8 తేదీలలో సుదీర్ఘ వాదోపవాదములు జరిగిన దరిమెల వర్గీకరణ పట్ల సానుకూల వాతావరణం ఏర్పడటమే కాక సమస్య సాధన కోసం కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వచ్చి వర్గీకరణ సమస్యను పరిష్కరించడానికి ఎంతో కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేసినారు ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించే ఈ మాదిగల ఆత్మగౌరవ కవాతు ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చినారు ఈ సమావేశంలో కనకం జనార్ధన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గొడ్డు గొర్ల వసంత రావు మాదిగ, గొడ్డు గొర్ల రామకృష్ణ మాదిగ ,డీలర్ శ్రీనివాస్ మాదిగ ,గొడ్డుగొర్ల వెంకటబుచ్చి మాదిగ ,ఏపూరి వెంకటేష్ మాదిగ ,సంజీవరావు మాదిగ ,జి వెంకట్ నారాయణ మాదిగ ,జి హరికృష్ణ మాదిగ,గొడ్డుగొర్ల భాస్కర్ మాదిగ, సిరిపురపు పుల్లయ్య మాదిగ,పాత కోటీ వెంకటేష్ మాదిగ,జి నాగయ్య మాదిగ,బుర్ర శేఖరుమాదిగ, సిరిపురపు వీరయ్యమాదిగ,సిరిపురపుగోపిమాదిగ, గొడ్డుగొర్ల గణేష్ మాదిగ, ఇనప సైదులు మాదిగ, శ్రీకాంత్ మాదిగ, శ్రీనాథ్ మాదిగ,కోట శంకర్ మాదిగ ,గొడ్డుగొర్ల కాళీ ప్రసాద్ మాదిగ,గొడ్డుగొర్ల వినోద్ మాదిగ,గోపిలక్ష్మణ్ మాదిగ చుంచు విజయ్ మాదిగ, చుంచు కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ గా రవీందర్ నాయక్ విధేయతకు దక్కిన గౌరవం- వరుసగా మూడు సార్లు ఎన్నిక



సూర్యాపేట జిల్లా, జూన్ 25 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట జిల్లా సేవాలాల్ సేన కన్వీనర్ గా జిల్లా లోని మేళ్ల చెరువు మండలం హేమ్లా తండాకు చెందిన ధరావత్ రవీందర్ నాయక్ ఏకగ్రీవగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రలో ఏర్పాటు చేసిన ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి ఉన్నతికీ, జాతి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఇది సంఘం పట్ల, జాతి పట్ల చూపిన విధేయత కు దక్కిన గౌరవమని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కాగా వరుసగా మూడో సారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జాతి,ప్రజల, సంఘం పట్ల రవీందర్ నాయక్ కు ఉన్న అంకిత భావానికి నిదర్శనమని పలువురు నాయకులు కొనియాడారు.

# కేత బోయిన రాధాకృష్ణ రెండవ వర్ధంతి



వాస్తవ తెలంగాణ కూసుమంచి : కాచిరాజు గూడెంసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కేత బోయిన రాధాకృష్ణ రెండవ వర్ధంతి కాచిరాజు గూడెం గ్రామంలో కేతబోయిన రాధాకృష్ణ రెండవ వర్ధంతి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ముందుగా గ్రామంలో భారీ ప్రదర్శన తీయడం జరిగింది అనంతరం రాధాకృష్ణ అన్న స్థూపం దగ్గర సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి పూలదండ వేయడం జరిగింది తరువాత జరిగిన సభకి తోట చిన్న అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పార్టీ డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మండల కార్యదర్శి శీలం సుదర్శన్ జిల్లా నాయకులు ఖాసిం అన్న ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఐ వెంకన్న పార్టీ ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్ రావు పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ఉమాశంకర్ గ్రామ కార్యదర్శి మహంకాళి ఉప్పలయ్య వీర్ల లింగయ్యలు ఈ సభలో మాట్లాడారు కామ్రేడ్ రాధాకృష్ణ అన్న గ్రామాలలో దళితులు ఇతర పేదలను ఈ వ్యవస్థ మార్పు కోసం కూడగట్టాడు వ్యవసాయ కూలి రేట్లు పెరుగుదల కోసం ఉద్యమించాడు విద్య వైద్యం తదితర పోరాటాలలో ముందుండి నడిపించిన ధైర్యశాలి పీడిత ప్రజల తలలో నాలుక లాగా నీటిలో చేపలాగా పనిచేశాడు అని అన్నారు ప్రతిఘటన పోరాటమే నా ఊపిరి అని పనిచేసిన కామ్రేడ్ రాధాకృష్ణ అన్న మాయదారి గుండెపోటుతో అన్న మరణించడం విప్లవ శ్రేణులకు పార్టీ కార్యకర్తలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ అన్న జీవిత సహచరి రాధక్క. చందు. జానకి రామయ్య. పుచ్చకాయల రాంబాబు గుడి చుట్టు గోపి. గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారుశీలం సుదర్శన్
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి 9848672408

## మూడు రోజులపాటు పత్రీజీ ధ్యాన మహా యజ్ఞం,ధ్యాన ఆత్మ జ్ఞాన కార్యక్రమం- ఈ నెల 28,29,30 తేదీలలో శ్రావణ్ కన్వెన్షన్ హాల్లో నిర్వహణ

-పిఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయికృష్ణా రెడ్డి



ఆర్మూర్ జూన్ 25, వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానమహ శక్తి క్షేత్రం మరియు పిఎంసి వారి ఆధ్వర్యంలో ఈనెల 28, 29, 30 తేదీలలో మూడు రోజులపాటు పత్రీజీ ధ్యాన మహా యజ్ఞం ధ్యాన ఆత్మ జ్ఞాన కార్యక్రమాన్ని శ్రావణ్ కన్వెన్షన్ ఆర్మూర్ నందు నిర్వహించడం జరుగుతుందని పిఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయికృష్ణా రెడ్డి, సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ ఏనుగు తిరుమల గంగారం, కోశాధికారి నల్ల గంగారెడ్డి తెలిపారు.మూడు రోజులపాటు జరిగే కార్యక్రమానికి ఉచిత వసతి తో పాటు భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతిరోజు ధ్యానం మరియు గురువుల మరియు పిరమిడ్ మాస్టర్ల సందేశాలు , సాంస్కృతిక కార్యక్రమాలు, ఆత్మజ్ఞాన సందేశాలు, పిరమిడ్ మాస్టర్ల అనుభవాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం గౌరవ కమిటీ సభ్యులు కూనింటి శేఖర్ రెడ్డి, బొడ్డు దయానంద్, పెంబర్తి నారాయణ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# మెగా డిఎస్సిని ప్రకటించాలి

## ,గ్రూప్ -2,గ్రూప్ -3 పోస్టులను పెంచాలి -పోటీ పరీక్షల విద్యార్థుల డిమాండ్




ఆర్మూర్ జూన్ 25, వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నిజామాబాద్ జిల్లా కేంద్రం లో ప్రాంతీయ గ్రంథాలయం, నిజామాబాద్ లో ప్లకార్డులతో నిరసనతెలిపారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు , నిరుద్యోగులు మరియు విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు ఇందులో బాగంగా బివిఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ బట్టు,మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు మరియు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు... లేని యెడల ప్రభుత్వం పై పెద్దయెత్తున ఆందోళనలు చేపడుతాం .. "కొట్లాది సాధించుకున్న తెలంగాణ లో కొలువుల జాతర కోసం కొట్లాడటం" సిగ్గు చేటు... గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ఇపుడు కాంగ్రెస్ చేస్తుంది .. విద్యార్థుల సంక్షేమాన్ని పక్కన పెట్టి .. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సిగ్గు చేటు... అని.. విద్యార్థులకు ద్రోహం చేస్తే సహించేది లేదని., "ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే పొలిమేర వరకు తరిమి కొడతాం .. ప్రాంతం వాడే ద్రోహం చేస్తే అక్కడే పాతిపెడతం..." అన్న కాళోజీ మాట నీ మర్చిపోవద్దు హెచ్చరించారు... అసెంబ్లీ నీ మరియు ముఖ్యమంత్రి , మంత్రులు, ఎంఎల్ఏ ల కార్యాలయాలు ముట్టడిస్తం అని అన్నారు .

డిమండ్లు:-

**1. మెగా డిఎస్సి నీ ప్రకటించాలి., డిఎస్సి పరీక్షను సెప్టెంబరు లో నిర్వహించాలి.**

**2. టీచర్ల బదిలీలు ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలను కూడా ఈ డిఎస్సి లో నే బర్తి చేయాలి.**

**3. ,గ్రూప్ -2 ,గ్రూప్ -3, పోస్టులను పెంచాలి.**

**4. కొత్తగా టెట్ ఉత్తీర్ణత సాధించిన వారికి డిఎస్సి పరీక్ష రాయడానికి అవకాశం కల్పిస్తూ... 3నెలల నిర్ణీత సమయాన్ని కేటాయించాలి.అని అన్నారు ... అనంతరం జిల్లా ప్రాంతీయ గ్రంథాలయం వద్ద నిరసన తెలియజేశారు... ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు , ఉద్యోగ ఆశావహులు శంకర్, లక్ష్మణ్, ప్రవీణ్, నర్సయ్య, స్పందన, రుక్మిణి, కృష్ణవేణి, రాధిక, చంద్రభాగ్య, స్వరూపరాణి, విమల, మమత, వీణా, లత, కల్పన, జ్యోతి, మహాలక్ష్మి, మధుకర్, తదితరులు పాల్గొన్నారు...**

# రైతు భరోసా పథకం పై వీడియో కాన్ఫరెన్స్



కూసుమంచి వాస్తవ తెలంగాణ :ఈరోజు కూసుమంచి మండలంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ గారు మరియు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయనిర్మల పాల్గొన్నారు. ఇందులో భాగంగా రైతు భరోసా పథకం గురించి నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా పథకం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ మంది రైతులకు లబ్ధి చేకూరుతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడి అభిప్రాయాలను సేకరించడం జరిగింది. అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించడం జరిగింది. అనంతరం ఈరోజు ప్రారంభమైనటువంటి స్పెషల్ క్రాప్ సర్వేను జాయింట్ కలెక్టర్ గారు, డీఈఓ గారు మరియు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏవోలు వాణి, అరుణకుమారి , సీతారాంరెడ్డి, నాగేశ్వరావు , 29 క్లష్టర్ల ఏఈవోలు మరియు రైతులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేసంభాని చంద్రశేఖర్



వాస్తవ తెలంగాణ కూసుమంచి : ఇటీవల మరణించిన కూసుమంచి మండలం మల్లాయిగూడెం మాజీ సర్పంచ్ దివంగత చిలకల వెంకటస్వామి సతీమణి చిలకల రంగమ్మ చిత్రపటం వద్ద నివాళ్ళు అర్పిస్తున్న మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్ బెల్లంకొండ వెంకన్న చెన్ను వెంకటరమణ పి.బి శ్రీనివాస్

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ శివశంకర్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: మొబైల్ ఫోన్లకి స్క్రీన్ గార్డు, పౌచులు వాడే వాహనదారులు తలకు హెల్మెట్ ఎందుకు ధరించరుజీవులకు ప్రాణాధారం అయిన గాలి, నీరు, ఆహారం కలుషితం కానివ్వరాదు, ప్లాస్టిక్ వాడకం తగ్గించి, మొక్కలు విరివిగా నాటాలిపర్యావరణ పరి రక్షణ కోసం గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న షేర్ అంబ్రేల్ల ఫౌండేషన్ ,ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా లక్ష మొక్కలు నాటే “ఐ సేవ్ మై ఎర్త్ కాంపెయిన్” ప్రారంభించారులిదాని లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానన్నీ సఫిల్ గూడా కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ లోనిర్వహించారు దానికి అతిధులుగా ట్రాఫిక్ సీఐ శివ శంకర్ ,షేర్ యంబ్రేల్ల ఫౌండర్ విజయ అర్చన పర్యావరణవేత్త అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. జి ఎన్ .జగన్ , కృష్ణ వేణి డైరెక్టర్ చంద్ర మౌళి ప్రిన్సిపాల్ జాన్ సురేష్ పాల్గొని విద్యార్థులకు పర్యావరణం మీద అవగాహనా కల్పించి మొక్కలు నాటారు , కాలుష్యం బారీనా పడకుండా ప్లాస్టిక్ వాడకుండా మన ఆరోగ్యాలను రక్షించు కోవాలంటే ప్రతి ఒక్కరు విరివిరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు !ట్రాఫిక్ సిఐ శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ నిర్ణీత వయసు వచ్చాక, లైసెన్సు పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలి లేనిచో వాహన యజమాని కూడా శిక్ష తప్పదు అని హెచ్చరించారు. అంతేకాకుండా ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్, ఆపోజిట్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ మొదలగు ట్రాఫిక్ ఉల్లంఘనల గురించి వాటి వల్ల కలిగే దుష్ఫలితాల గురించి వివరించడం జరిగింది. అలాగే రోడ్డుపైన నడిచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీబ్రా క్రాసింగ్ లైన్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివరించారువిద్యార్థులు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బస్సులో ప్రయాణించేటప్పుడు చేతులు, తల కిటికీ అద్దాల బయట పెట్టవద్దు అని, చిన్న పిల్లలను బస్సు వద్దకు రాకుండా చూడాలని చెప్పారువినాయకునికి వలె ఒక తలపోతే మరోతలను మానవులు పొందలేరు కావున హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని సూచించారు, ఫోర్ వీలర్ నడిపేవారు సీడ్ బెల్ట్ తప్పక ధరించాలన్నారుచదువునే వయసులో చెడు వ్యసనాలకు(మత్తు పదార్థాలు, డ్రగ్స్) ఆకర్షితులై విలువైన జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించడం జరిగింది.సందేశాన్నిచ్చార

ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహనతో పాటు మంచి విద్యార్థిగా ఉంటూ ఎన్ని అవాంతరాలు వచ్చిన అనుకున్నది సాధించడానికి ఎలా కష్టపడి ఎదగాలో వివరించి స్ఫూర్తిదాయక సందేశాన్నిచ్చారు.

# జిల్లా ఎస్పి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలక్టర్



సూర్యాపేట జిల్లా, జూన్ 25 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ఎస్పి కార్యాలయం నందు ఈరోజు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐ పీ ఎస్ గారిని జిల్లా కలక్టర్ తేజస్ నందులాల్ పవార్ ఐఏఎస్ గారు మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్చం అందించి ఎస్పి గారికి శు భాకాంక్షలు తెలిపినారు. ఆనంతరం శాంతిభద్రతలు, జిల్లా స్థితిగతులు, ఇంటలిజెన్స్ నిఘా, రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై వారు చర్చించారు. జిల్లా యంత్రాంగాన్ని సమన్వయంతో సమర్ధవంతంగా పని చేయించాలని అన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్



సూర్యాపేట జిల్లా, జూన్ 25 (వాస్తవ తెలంగాణ న్యూస్) :జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ.గోవర్ధన్ రెడ్డి గారిని ఈరోజు కోర్టు సముదాయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన ఎస్పి గారు. అంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు క్యాలండర్ నంబర్, కేసు ట్రైయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తులకు శిక్షల అమలు మొదలగు అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసు సమన్వయంతో పని చేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి గారు అన్నారు.

# ఈ సీ ఐ యల్ నుండి సికింద్రబాద్ కి నూతన రూట్ 38టి /16 సి ఆర్ బస్సు ప్రారంభం



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : గౌతం నగర్, ఉత్తమ్ నగర్,జ్యోతి నగర్ వాసులు ప్రయాణ సౌకర్యం.కుషాయిగూడ డిపో మేనేజర్ శ్రీ పి చంద్రకాంత్ గారు మీడియా తో మాట్లాడుతూ ఉత్తంనగర్,జ్యోతి నగర్ నివాసుల కోరిక మేరకు వారి సౌకర్యార్థం 27.06.2024 నుండి ఒక కొత్త బస్ రూట్ నీ ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కొత్త రూట్లో నడిపే బస్ రూట్ నీ 38టి /16 సి ఆర్ ను కల్గి ఉండి ఇసిఐల్ నుండి వయా సాయినాథ పురం, భరత్ నగర్, ఆర్టీసీ కాలనీ, ఈస్ట్ అనంద్ బాగ్, ఉత్తమ్ నగర్ ,జ్యోతి నగర్,తుకారాం గేట్, శెన్నాయి నర్సింగ్ హెూం మీదుగా సికింద్రాబాద్ ( రతిఫైల్) వరకు నడపబనని తెలిపారు. ఈ.సి. ఐ యల్ మరియు సికింద్రాబాద్ (రతి ఫైల్ ) నుండి మొదటి బస్ ఉదయం 7:30 నిలకు ప్రారంభం అయి ప్రతీ 30 ని:ల వ్యవధిలో ఒక బస్ ఉంటుందని...సికింద్రాబాద్ మరియు ఈ సి ఐ యల్ నుండి రాత్రి 8:5%ా% చివరి బస్ ఉంటుందని తెలిపారు.కావున ప్రయాణికులు అట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని లోని కాకతీయ నగర్ సాయిరాం బేకరీ పక్కన లైన్ లో 22 లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి .కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సత్య లక్ష్మి గారపాల్గొన్నా డివిజన్ బిజెపి నాయకులు వెంకటేష్, రమేష్, మల్లేష్, మహేష్ , మరియు కాలనీవాసులు విజయ్, భార్గవ్ పాల్గొన్నారు.

# కిసాన్ అగ్రి మల్ తో రైతులకు ఎంతో మేలు



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: జహీరాబాద్. రైతులకు కావలిసిన అన్నిరకాల ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్, వ్యవసాయ పరికరాలు ఓకేదగ్గర లభించే విధంగా కిసాన్ అగ్రిమాల్ ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జహీరాబాద్ డివిజన్ అగ్రికల్చర్ ఆఫీసర్ భిక్షపతి అన్నారు. సోమవారం జహీరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లికార్జున కిసాన్ అగ్రి మాల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ ఇప్పటి వరకు జహీరాబాద్ ప్రాంతంలో లేని విధంగా అన్ని సౌకర్యలతో వివిధ రకాలైన ఫర్టిలైజర్స్, సీడ్స్, క్రిమి సంహారక మందులు, పనిముట్లతో కూడిన మాల్ ఏర్పాటు చేయడం పట్ల మాల్ ఓనర్ సాయిరెడ్డి రవీందర్ రెడ్డిని అభినందించారు. ఈ అవకాశాన్ని జహీరాబాద్ డివిజన్ రైతులు సద్వినియోగం చేసుకొని లబ్దిపొందాలని సూచించారు. అన్నిరకలైన ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్, డ్రిప్ లకు శ్రీమల్లిఖర్జున కిసాన్ ఆగ్రిమాల్ డ్రిస్టిబ్యూటర్ కల్గియున్నందున తక్కువ ధరలకే లభిస్థాయన్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా నాణ్యమైన సీడ్స్,ఎరువులు, పురుగు మందులు సరఫరా చేయాలని మాల్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, వ్యవసాయ విస్తరణ ఆధికారి ప్రతిప్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు రామకృష్ణరెడ్డి, గుండప్ప, వివిధ పార్టీల నాయకులు, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా సత్యనారాయణ సేవలు మరువలేనివి



సూర్యాపేట టౌన్, జూన్ 25 (వాస్తవ తెలంగాణ న్యూస్) :సుధాకర్ పీవీసీ అధినేత సర్గీయ మీలా సత్యనారాయణ సేవలు మరువలేనివని మాజీ శాసన సభ్యులు దోసపాటి గోపాల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మారుతీ విజ్ఞానికేతన్, సుధాబ్యాంకులో మీలా సత్యనారాయణ ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజకీయ వేత్తగా, వ్యాపారవేత్తగా మచ్చలేని నాయకునిగా పేరు తెచ్చుకున్నారన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, ఉపాధ్యాయునిగా, సామాజిక వేత్తగా ఆయన అనేక సేవలు చేశారని కొనియాడారు. సుధాకర్ పీవీసీ స్థాపించి దేశ వ్యాప్తంగా పేరొందిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. అంతకు ముందు మీలా కుటుంబ సభ్యులు గాంధీనగర్ తోటలో ఆయన విగ్రహానికి, సుధాకర్ పీవీసీ కార్యాలయంలో మీలా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, పెద్దిరెడ్డి గణష్, పీవీసీ అధినేతలు మీలా మహదేవ్, మీలా జయదేవ్, మీలా వాసు దేవ్, సుధాబ్యాంకు డైరెక్టర్లు బోనగిరి భాస్కర్, శంకర్ లాల్, శ్రవణ్ కుమార్, రాచర్ల కమలాకర్, శర్మ, శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ని కలిసిన అఖిలపక్ష నాయకులు



సూర్యాపేట కలెక్టరేట్, జూన్ 25 (వాస్తవ తెలంగాణ న్యూస్) :నూతనంగా వచ్చిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట జిల్లా అఖిలపక్ష పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, దేవరశెట్టి సత్యనారాయణ, అబీద్, కోట గోపి, డేగల రమేష్, బి ఎస్ పి స్టాలిన్ మరియు తదితరపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం,



సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా మధ్యతరగతి మరియు ఆర్థిక స్తోమత లేని పేద ప్రజల కొరకు బుధవారం హత్నూర గ్రామంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ వారు కలిసి సంయుక్తంగా నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శివశంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ కు అర్హత పొందిన వారికి ఉచిత బస్ సౌకర్యంతో పాటు భోజన సౌకర్యం కల్పించి ఆపరేషన్ చేయబడుతుందన్నారు. కార్యక్రమానికి హత్నూర గ్రామస్తులే కాక చుట్టుపక్కల గ్రామస్తులందరూ ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాలని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శివ శంకర్ రావు తెలిపారు.

# సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన ఎస్పి సన్‌ప్రీత్ సింగ్.రాత్రిళ్ళు పట్టణ రోడ్లపై ఆకతాయిలను,యువకులను కట్టడి చేయాలి - ఎస్పి.



సూర్యాపేట టౌన్, జూన్ 25 (వాస్తవ తెలంగాణ న్యూస్) :పట్టణ పియస్ సరిహద్దులు,పియస్ పరిధిలో నమోదయ్యే నేస్వభావం గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పి సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో అక్రమ కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రాత్రిపూట యువకుల, ఆకతాయిల కదలికలను పూర్తిగా అరికట్టాలని పట్టణ పోలీసులను ఆదేశించారు. గంజాయి వినియోగించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పట్టణంలో గంజాయిని నిర్మూలించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాలని, నిత్యం తనిఖీలు చేయాలని అన్నారు. పట్టణ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచి నేరాలకు అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలను కవర్ చేయాలని అన్నారు. కేసులు పెండింగ్ ఉండకుండా పని చేయాలి, నైపుణ్యంతో కేసుల దర్యాప్తు చేయాలని అన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని సూచించారు.అలాగే ట్రాఫిక్ పీఎస్, సీసీఎస్ పీఎస్‌లను సందర్శించారు.

# సేవా భావం కల్గిన వ్యక్తి డాక్టర్ రాంమూర్తి యాదవ్..



ఘనంగా డాక్టర్ రాంమూర్తి యాదవ్ జన్మదిన వేడుకలు సూర్యాపేట టౌన్,జూన్ 25 (వాస్తవ తెలంగాణ న్యూస్) : వైద్య రంగం లో ఎన్నో సేవలు చేసి ప్రజల మన్నలను పొందిన సేవా తత్పరుడు, సేవా భావం కల్గిన వ్యక్తి,ప్రముఖ వైద్యుడు శ్రీ కృష్ణ యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంమూర్తి యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి తన నివాసం వద్ద అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు.అనంతరం పలువురు రాజకీయ నాయకులు కేక్ కట్ చేసి శాలువ లతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా,షఫీ ఉల్లా, గట్టు శ్రీను, వల్దాస్ దేవేందర్,సూరన్న, ఫారుక్, సాజిత్ ఖాన్, భైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీను, నేరెళ్ల మధు, గిరి, యడ్ల వీరమల్లు, అబ్దుల్ రహీం తదితరులు

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA**,H.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850